# నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# ఆదిలాబాద్

సోమవారం 27 నవంబర్ 2023
MONDAY, NOVEMBER 27, 2023

ADILABAD

పేజీలు PAGES : 8


## జాన్సన్ నిస్వార్థంగా సేవ చేస్తడు..

జాన్సన్ డబ్బుల కోసం రాజకీయాల్లోకి రాలేదు. దేవుడు ఆయనకు చాలా డబ్బులు ఇచ్చాడు. అమెరికాలోనే సాఫ్ట్‌వేర్ కంపెనీ ఉంది. ఇక్కడున్న ఎమ్మెల్యే సక్కగ లేదు. అంత పిచ్చిపిచ్చి యవ్వారం ఉంది. మాట్లాడితే వాళ్లు లంచాలు తీసుకుంటున్నరని చాలా కంప్లైంట్స్ వస్తున్నయ్. నీలాంటి యువకులు, బుద్ధిమంతులు, చదువుకున్నోళ్లు రాజకీయాల్లోకి వస్తే లాభం జరుగుతదని నేను పిలిస్తే వచ్చాడు. ఆయనంతట ఆయన టికెట్ అడగలేదు. మీకు నిస్వార్థంగా మంచి సేవ చేస్తడు. నాలెడ్జ్ ఉన్నోడు, దేశవిదేశాలు తిరిగిన వ్యక్తి, అవగాహన ఉన్నోడు, నా కుటుంబానికి దగ్గరున్నోడు గెలిస్తే మీకు లాభం జరుగుతది. - సీఎం కేసీఆర్




గుండుపై కేసీఆర్ అక్షరాలతో అభిమాని

**ఖానాపూర్, నిర్మల్** వాటి చుట్టూ పక్కల ఉన్న ఐదారు నియోజకవర్గాల నుంచి కాంగ్రెస్ గవర్నమెంట్ పుణ్యమాని మన బిడ్డలు చాలా మంది గల్ఫ్‌కు పోయి బతుకుతున్నరు. మా గురించి కూడా ఆలోచించమని చాలా రోజుల నుంచి కోరుతున్నరు. తప్పకుండా ఈ గల్ఫ్‌కు పోయినోళ్ల బాధలేంది. ఈసారి ఆలోచించి వాళ్లకు పూర్తి సాయం చేయడానికి ప్రత్యేక కార్యక్రమం తీసుకుంటాం.

**జాన్సన్ నాయక్..** నా కొడుకు రామ్ క్లాస్‌మేట్. మొన్న రామ్ ఇక్కడికి వచ్చినప్పుడు ఖానాపూర్‌ను దత్తత తీసుకుంటా అని చెప్పినట్లు తెలిసింది. ఇగ, రామారావు దత్తత తీసుకున్నంక మీకు ఏం తక్కువైతది. ఏం బాధ లేదు. మీరు జాన్సన్ నాయక్‌కు ఓటు వేస్తే నాకు ఓటు వేసినట్లే లెక్క.

**ఒక రోజు నేనే** స్వయంగా రాష్ట్ర అధికారులందరినీ తీసుకొని క్యాంప్‌నకు వస్తా. దినమంతా ఖానాపూర్‌లో ఉండి ఏం పనులు అవసరం ఉన్నయో నోట్ చేసి అవన్నీ చేపిస్తా. - సీఎం కేసీఆర్

ఖానాపూర్ ప్రజా ఆశీర్వాద సభకు తరలివచ్చిన ప్రజలకు నమస్కరిస్తున్న సీఎం కేసీఆర్, అభ్యర్థి జాన్సన్ నాయక్




జాన్సన్ నాయక్ కటౌట్ చూపిస్తున్న యువతి



# మరో 20 వేల ఎకరాలకు నీళ్లిస్తాం..

## సదర్మాట్ స్థిరీకరణ కోసమే పైన బ్యారేజ్ కట్టినం

- అడ్డం పొడుగు మాట్లాడేవాళ్ల మాటలు నమ్మాల్సిన పని లేదు..
- జాన్సన్ నాయక్‌కు ఓటు వేస్తే.. నాకు ఓటు వేసినట్లే..
- రామారావు దత్తత తీసుకుంటా అన్నంక మీకు ఇంకేం బాధ..
- ఇక్కడున్న ఎమ్మెల్యే మంచిగ లేదు.. మాట్లాడితే లంచాలు తీసుకుంటున్నరు..
- అందుకే నేను పిలిస్తేనే జాన్సన్ వచ్చాడు.. మీకు నిస్వార్థంగా మంచి సేవ చేస్తారు..
- గల్ఫ్‌కు పోయినోళ్లకు న్యాయం చేయడానికి మంచి కార్యక్రమం తీసుకుంటాం..
- ఖానాపూర్‌లో ఏం పనులు అవసరం ఉన్నాయో.. అవన్నీ నేను దగ్గరుండి చేపిస్తా..
- ఖానాపూర్ నియోజకవర్గ 'ప్రజా ఆశీర్వాద సభ'లో ముఖ్యమంత్రి కేసీఆర్

.. 2, మధ్యపేజీలో

> మంచి మెజార్టీతో బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తది. కాంగ్రెస్ అంతా మటాష్. ఒట్టిదే గ్యాస్.. ఏం లేదు.. అంత ఒట్టిదే బొబ్బ తప్ప ఏం లేదు. - సీఎం

''**నిజాం సర్కారు కాలంలో** సదర్మాట్‌ను 15 వేల ఎకరాల ఆయకట్టుకు నీరందించాలని నిర్మించారు. మరో 20 వేల ఎకరాలకు నీరందించడానికి బ్యారేజ్ కట్టినం. కెనాల్‌కు నిధులు మంజూరు చేసినం..'' అని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు స్పష్టం చేశారు. ఆదివారం నిర్మల్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గ 'ప్రజా ఆశీర్వాద సభ'కు కేసీఆర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సదర్మాట్ పైన బ్యారేజ్ కట్టిందే దాని స్థిరీకరణ కోసమని, మీ కోసమని ఉద్ఘాటించారు. ఎలాంటి అనుమానాలు అక్కర లేదని, ఆ పని నేను చేయిస్తా. నా జిమ్మేదారి అని హామీ ఇచ్చారు. జాన్సన్ నాయక్ నా దృష్టికి ఖానాపూర్‌లో డిగ్రీ కాలేజీ, రెవెన్యూ డివిజన్ కావాలని చెప్పాడన్నారు. ఈ రెండు కూడా న్యాయమైన విషయాలే తప్పకుండా నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. రైతుబంధు రూ.16 వేలు కావాలన్నా, 24 గంటల కరెంట్ సప్లయ్ కావాలన్నా జాన్సన్ నాయక్ గెలవాలన్నారు. గతంలో కరెంట్ బాధలేంది, ఇవాళ కరెంట్ ఏ విధంగా ఉందనేది మీ కండ్ల ముందే ఉందన్నారు. అందుకే జాగ్రత్తగా ఆలోచించి ఓటు వేయాలని, లేకపోతే మనం దెబ్బతినే ప్రమాదం వస్తుందని సూచించారు.

- మంచిర్యాల, నవంబర్ 26(నమస్తే తెలంగాణ ప్రతినిధి)

---

- ఆరు గ్యారంటీలపై అప్పుడే హ్యాండిచ్చిన హస్తం
- భూ యజమాని, కౌలుదారులో ఎవరికో ఒకరికే సాయమంటూ స్పష్టం
- బహిరంగంగానే చెప్పేసిన టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి
- ఎన్నికలకు ముందే బయటపడ్డ బాగోతం
- మండిపడుతున్న జనం

## మోసపోతే గోసపడుతం

# కాంగ్రెస్ కుట్ర బహిర్గతం

## రైతు భరోసాపై రేవంత్ యూ-టర్న్

..8లో

**ఎన్నికలకు ముందే** కాంగ్రెస్ కుట్ర బహిర్గతమైంది. రైతు భరోసాలో భాగంగా పట్టాదారుతో పాటు కౌలుదారుకు ఎకరాకు రూ. 15 వేలు ఇస్తామని ప్రకటించి.. అప్పుడే యూ-టర్న్ తీసుకున్నది. భూ యజమాని లేక కౌలు రైతులో.. ఎవరికో ఒకరికి మాత్రమే సాయమందిస్తామంటూ టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించడంపై సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతున్నది. ఎన్నికల్లో ఓట్లు దండుకునేందుకు 'ఆరు గ్యారంటీల'తో ముందుకొచ్చి.. అప్పుడే హ్యాండివ్వడం విమర్శలకు తావిస్తున్నది. మాటిచ్చి తప్పడంలో ఆరితేరిన 'హస్తం'.. మరోసారి తన బాగోతం బయటపెట్టుకొని నవ్వుల పాలయ్యిందంటూ ప్రజానీకం మండిపడుతున్నది. - ఆదిలాబాద్, నవంబర్ 26 (నమస్తే తెలంగాణ)

